www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -21 సోమవారం 21 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## కొత్త సిలబస్ తోనే డీఎస్సీ పరీక్షలు

- ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్
- పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్



అమరావతి, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, ::**
ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ (https:// cse.ap.gov.in, https:// apdsc.apcfss.in)తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక వీడియోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, పరీక్షా షెడ్యూల్, సిలబస్, టీచర్ పోస్టుల వివరాలు, సంబంధిత జీఓలు, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఇవాళ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచినట్లు డైరెక్టర్ విజయరామరాజు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో ఎకో టౌన్..

### జపాన్ సంస్థలతో తెలంగాణ సర్కారు ఒప్పందం

- జపాన్‌లోని కిటాక్యుషు మాదిరిగా భాగ్యనగరం
- భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం
- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: రేవంత్
- కిటాక్యుషు నగరాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- హైదరాబాద్‌లో జపనీస్ పాఠశాల ఏర్పాటు యోచన

హైదరాబాద్, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :** హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తం చేశారు. సుస్థిరత ఇకపై



## త్వరలో ఆర్టీసీలో 3,038 ఉద్యోగాల భర్తీ

: మంత్రి పొన్నం



హైదరాబాద్, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, ::**టీజీఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అతి త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వీటిలో డ్రైవర్-2,000, శ్రామిక్స్-743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)-114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)-84, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్-25, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)-23, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్-15, సెక్షన్ ఆఫీసర్ (సివిల్)-11, మెడికల్ ఆఫీసర్ (జనరల్)-07, మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్)-07, అకౌంట్స్ ఆఫీసర్-06 పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

## ఉప ఎన్నికలొస్తున్నాయ్

- ఈ ఏడాదే జరగనున్న పోరు పార్టీ శ్రేణులంతాసిద్ధంగా ఉండాలి
- ఓటర్లు కాంగ్రెస్‌ను గెలిపించితినే అన్నంలో మన్ను పోసుకున్నారు
- సిఎం మాటలన్నీ బోగస్ కెసిఆర్ గెలుపు చారిత్రక అవసరం : కెటిఆర్



హైదరాబాద్ **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :** రాష్ట్రంలో ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు వస్తాయని, అందరూ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయం అని పేర్కొన్నారు. త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి కెటిఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మిగతాది 2లో...

## బీజేపీ విధానాలపై కాంగ్రెస్ పోరు

- దేశవ్యాప్తంగా అధికార ప్రతినిధుల నియామకం
- తెలంగాణకు రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా
- ఏపీకి ఠాకూర్, సాల్మాన్ సోజ్..
- కేరళకు కొప్పుల రాజు



న్యూఢిల్లీ,**ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**
దేశవ్యాప్తంగా బీజేపీ విధానాలపై కాంగ్రెస్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. తొలివిడతలో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆదివారం రాత్రి అన్ని రాష్ట్రాలకు 57 మంది అధికార ప్రతినిధులను ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడ-వారాణసీ, కాశ్మీర్-తిరువనంతపురం వరకు స్వాతంత్ర్య పోరాట సజీవ స్మారక చిహ్నాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ స్పష్టం చేసింది. సోమవారం నుంచి గురువారం(ఈనెల 24) వరకు దేశంలోని 57 నగరాల్లో మీడియా సమావేశాలను నిర్వహించేలా.. తాజాగా ప్రకటించిన అధికార ప్రతినిధులను ఆదేశించింది. మిగతాది 2లో...

## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

- తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు
- గోగర్భం వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు
- 15 రోజుల్లో మఠం ఖాళీ చేసి భవనం అప్పంగించాలంటూ టీటీడీ నోటీసులు



2లో

## తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతా

### జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

- 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి
- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా




అమరావతి, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలియజేశారు. '75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నాకు ఎప్పుడూ తోడునీడగా ఉండి, ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి సీఎంగా అవకాశం కల్పించిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలుగు సమాజం పురోగతి కోసం అలుపు లేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను' అని ప్రజలకు హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారమన్నారు. అందరి సహకారంతో ఆ కలను నిజం చేస్తానని తెలిపారు.



## నేడు భారత పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

- భారత్ లో నాలుగు రోజుల పాటు పర్యటన
- కుటుంబ సమేతంగా భారత్ కు వస్తున్న జేడీ వాన్స్
- సాయంత్రం ప్రధాని మోదీతో చర్చలు
- చర్చల అనంతరం వాన్స్ దంపతులకు విందు ఇవ్వనున్న మోదీ

**ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేడు (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే. జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. మిగతాది 2లో...

## తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతా

(మొదటి పేజీ తరువాయి)

'ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే నా తపన, 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజమే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన జన్మభూమి సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకొచ్చిన పీ4 రాష్ట్రంలోని పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలన్నది నా ప్రయత్నం. వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను భావిస్తాను. జనం మన బలం. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందు వరుసలో ఉన్నాం. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతోపాటు అందరూ ఇందులో భాగస్వాములవ్వాలని ఆహ్వానిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## నేడుభారత పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

(మొదటి పేజీ తరువాయి)

జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జేడీ వాన్స్ కుటుంబం భారత్ లో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. రేపు జేడీ వాన్స్ ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. దేశ రాజధానిలోని పలు చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ ప్రధాని మోదీ నివాసానికి చేరుకోనున్నారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చర్చలు ముగిసిన అనంతరం జేడీ వాన్స్-ఉష దంపతులకు మోదీ విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులు ఎల్లుండి (ఏప్రిల్ 22) జైపూర్ లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 23న ప్రఖ్యాత తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.

## బీజేపీ విధానాలపై కాంగ్రెస్ పోరు

(మొదటి పేజీ తరువాయి) తెలంగాణకు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా, ఆంధ్రప్రదేశ్‌కు సీనియర్ నేతలు మాణిక్కంఠాకూర్, సాల్మాన్ సోజ్, కేరళకు కొప్పుల రాజును నియమించింది. ఏపీ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఝూర?ండ్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలకు రెండు కంటే ఎక్కువ మంది నేతలను ఎంపిక చేసింది. వీరంతా నాలుగు రోజుల పాటు ఆయా రాష్ట్రాల్లో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ తీరును ఎండగట్టనున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై దర్యాప్తు సంస్థల కేసులపైనా నిజాలను ప్రజలకు వివరించాలని అధికార ప్రతినిధులకు సూచించింది.

## ఏపీ మెగా డీఎస్సీ షెడ్యూల్ ఇలా..

నేటి నుంచి మే 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఫీజుల చెల్లింపు
మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షల నిర్వహణ
పరీక్షలన్నీ పూర్తయిన తర్వాత రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
ఆ తర్వాత వారం రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ
ఆ తర్వాత ఏడు రోజులకు ఫైనల్ 'కీ' విడుదల
అనంతరం వారం రోజులకు మెరిట్ జాబితా రిలీజ్


## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

అమరావతి,**ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**

సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు ఇచ్చింది. 15 రోజుల్లో మఠం ఖాళీ చేసి, భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారు. గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా, భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది. గతంలో టీటీడీ షోకాజ్ నోటీసులపై శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే, కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.

## అత్యున్నత స్థానానికి అశోక్ గజపతి.. త్వరలోనే ప్రకటన

అమరావతి, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**



కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజుకు కీలక పదవి దక్కబోతోందని ప్రచారం జరుగుతోంది. టీడీపీ అధిష్టానం కూడా ఆయనకు సముచిత స్థానం కల్పించాలని భావిస్తోంది. పార్టీలో చంద్రబాబు సహచరుడిగా సుదీర్ఘ కాలం కొనసాగిన అశోక్ గజపతిరాజు ప్రస్తుతం రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రత్యక్ష రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా వైదొలగిన ఆయనకు సమున్నత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని, త్వరలోనే అశోక్ గజపతికి అత్యున్నత స్థానం దక్కబోతోందని ప్రచారం జరుగుతోంది.%విజయనగరం జిల్లాకు చెందిన అశోక్ గజపతిరాజు ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటే 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలి నుంచి కాంగ్రెస్ వ్యతిరేక భావజాలం ఉన్న ఈ విజయనగరం మహారాజు.. 1983లో టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరారు. పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాం నుంచి అశోక్ పార్టీకి నమ్మకమైన నేతగా కొనసాగుతున్నారు. 1983 నుంచి 2009 వరకు మధ్యలో ఒకసారి తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన అశోక్ గజపతిరాజు టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి మంత్రిగా పనిచేశారు.టీడీపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత నెంబర్ టు స్థానంలో కొనసాగినా, అధిష్టానానికి నమ్మకస్తుడిగా, పార్టీకి పూర్తి విధేయుతతో పనిచేయడం అశోక్ గజపతి రాజు నైజం. అంతేకాకుండా వేల కోట్ల ఆస్తులను ప్రజలకు దానం చేసి రాజవంశీయుడిగా అశోక్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతి మరక అంటని ఏకైక నాయకుడిగా అశోక్ స్థానం సుస్థిరమంటారు. అదేసమయంలో 2014-18 మధ్య కేంద్ర పౌర విమానయాన మంత్రిగా పనిచేసి ప్రధాని మోదీ వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, నిబద్ధత, నిజాయితీ వంటి అదనపు అర్హతలతో అశోక్ ను ప్రధాని మోదీ గౌరవిస్తారని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ నుంచి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# హైదరాబాద్‌లో ఎకో టౌన్..

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితోపాటు పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జపాన్ పర్యటనలో భాగంగా సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఆదివారం పర్యావరణహిత కిటాక్యుషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకోనుంది. కాగా, కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టేకుచితో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర నమూనాలు, నదుల పునరుజ్జీవ విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్‌ఎల్సీ, నిప్పాన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు సీఎం సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌పై తెలంగాణ ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యుషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు.

పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితోపాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్- కిటాక్యుషు నగరాల మధ్య విమాన ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలనే అంశం చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాష పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువశక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కల్పిస్తే.. అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవ ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది.. పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతకుముందు సీఎం రేవంత్ బృందానికి కిటాక్యుషులో స్థానిక సంప్రదాయ రీతిలో స్వాగతం లభించింది.

జల్.. జంగిల్.. జమీన్ అంటూ హక్కుల కోసం పోరాడి, అసువులు బాసిన అడవి బిడ్డలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. వారి పోరాటం సదా స్ఫూర్తిదాయకమన్నారు. ఇంద్రవెల్లి అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నాలుగు దశాబ్దాల నిర్బంధం బద్దలైంది. ఇంద్రవెల్లి స్వేచ్ఛగా రెక్కలు విప్పుకొంది. నాకు అండగా నిలిచి.. ఇంద్రవెల్లి కొండల్లో దండోరా మోగించిన ఆదివాసీలకు అన్నగా, ఆత్మీయులకు దన్నుగా తీసుకున్న నిర్ణయం స్వేచ్ఛ" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# ఉప ఎన్నికలొస్తున్నాయ్

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు అని, తెలంగాణ సమాజానికి మళ్లీ కెసిఆర్‌ను సిఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంద వ్యాఖ్యానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కెసిఆర్ పరుగులు పెట్టించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో పార్టీకి జరిగిన నష్టం కంటే తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఎన్‌టిఆర్ పెట్టిన టిడిపి, కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీలు మాత్రమే తెలుగు రాష్ట్రాల్లో నిలబడ్డాయని చెప్పారు. మతం పిచ్చి లేపుడు తప్ప బిజెపి చేసింది ఏం లేదని, బడే భాయ్ మోదీ నాయకత్వంలో దేశం%ా% చోటే భాయ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వెనక్కిపోతుందని విమర్శించారు. మోదీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు అని, ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా మోదీ ఇవ్వలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ మాయమాటలకు వివిధ వర్గాల ప్రజలు మోసపోయారుకాంగ్రెస్ చెప్పిన మాయమాటలకు రాష్ట్రంలో ఆడబిడ్డలు, రైతులు,వృద్ధులు మోసపోయారని కెటిఆర్ అన్నారు. అశోక్ నగర్ వచ్చి రాహుల్ గాంధీ ఫోజులు కొట్టి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటే యువత మోసపోయిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను ఎవరూ నమ్మడం లేదని ఖర్గే,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, సిద్ధ రామయ్య, సోనియాగాంధీని పిలిచి హామీలు ఇప్పించారని విమర్శించారు. కాంగ్రెస్‌ను గెలిపించి తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలన్నీ బోగస్ అని, 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందని పేర్కొన్నారు.

ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోలేదని ఆరోపించారు. కానీ హైడ్రా పేరుతో పేదల ఇండ్లు మాత్రం కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సిఎం కాగానే ఎయిర్ పోర్టుకు మెట్రోను రద్దు చేశారని మండిపడ్డారు. తన భూములు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేశారు అంట అని పేర్కొన్నారు. రాజేంద్ర నగర్‌లో తనకు భూములు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, తనకు ఎక్కడ భూములు ఉన్నాయో వారు చూపించాలని అడిగారు. ఇచ్చిన హామీలకు పైసలు లేవంట,కానీ మూసీకి మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తారటా అని మండిపడ్డారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. ఇప్పుడు ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్లు ఖర్చు పెడతానని రేవంత్ రెడ్డి అంటున్నారని విమర్శించారు. ఫిబ్రవరి నెలలో 31 ఉండదని ఎంత నిజమో, రేవంత్ రెడ్డి మాటలు కూడ అంతే అని ఎద్దేవా చేశారు.

మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదు

ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కెటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు మంచి పనులు చేశారని అన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన హైటెక్ సిటీ సహా.. ఐటీ అభివృద్ధిని తాము కొనసాగించామని చెప్పారు. వైఎస్ ఆరోగ్యశ్రీ అనే మంచి పథకం పెట్టారని అసెంబ్లీలో కెసిఆర్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంచి పనులను బిఆర్ఎస్ ఎప్పుడూ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కెసిఆర్ ఆనవాళ్ళను చెరిపేస్తానంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 27న ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని చెప్పారు. నియోజకవర్గాల్లో జెండా దిమ్మెలకు గులాబీ రంగు వేసుకోవాలని, దిమ్మె లేకపోతే గుంపు మేస్త్రీతో కొత్తవి కట్టుకోవాలని తెలిపారు. గుంపు మేస్త్రి అంటే కట్టేటోడు అని, రేవంత్‌రెడ్డి కూలగొట్టే గుంపు మేస్త్రీ అని పేర్కొన్నారు. మూసీ పేరుతో ఇళ్ళు కూలగొడుతుంటే అడ్డుకున్నది గులాబీ జెండా.. లగచర్ల గిరిజన రైతుల కోసం పోరాటం చేసింది గులాబీ జెండా అని చెప్పారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవశం గులాబి జెండా అని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది బిఆర్ఎస్‌నే అని పేర్కొన్నారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీ కలిసి బిఆర్ఎస్‌ను లేకుండా చెయ్యాలని కంకణం కట్టుకున్నాయని ఆరోపించారు. ఈనెల 27 బహిరంగ సభతో కాంగ్రెస్,బిజెపి పార్టీల గుండెలు జారాలని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## వైసీపీ తొలి పీఏసీ...

# సంచలన నిర్ణయాల దిశగా !

అమరావతి, **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**


వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ (పీఏసీ) కీలక సమావేశం ఈ నెల 22న తాడేపల్లి వైసీపీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. పీఏసీని పునర్ వ్యవస్థీకరించిన తరువాత జరిగే మొదటి సమావేశం ఇదే కావడంతో ఆసక్తి నెలకొంది. పాత వారిని చాలా మందిని పీఏసీ నుంచి తప్పించారు. అలాగే సీనియర్లను కొత్త వారిని తెచ్చి చోటు కల్పించారు. %ాశ్రీఖఎఖఅఎబ్వ / ాశ్రీుఎవఎ: 1.01% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ% మొత్తం 33 మందితో పీఏసీని ఇటీవల వైసీపీ అధినేత జగన్ ఏర్పాటు చేశారు. ఈ పీఏసీకి కన్వీనర్ అన్న పోస్టుని కూడా క్రియేట్ చేసి దానికి సీనియర్ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డిని నియమించారు. ఇదిలా ఉంటే జగన్ అధ్యక్షతన 22న జరిగే పీఏసీలో చర్చించే అంశాల మీద ఇపుడు అంతా ఆలోచిస్తున్నారు. వైసీపీకి పీఏసీ అన్నది కొత్త కాదు, పార్టీ ప్రారంభించిన కొత్తలోనే దానిని ఏర్పాటు చేశారు. పార్టీలో అత్యున్నత విధాయక నిర్ణయ మండలిగా పేర్కొన్నారు. అయితే పీఏసీలో చాలా మంది సీనియర్లకు స్థానం ఇచ్చినప్పటికీ ఎక్కువగా సమావేశాలు గతంలో జరిగినవి లేవు అని ప్రచారంలో ఉంది. ఇక వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్ళూ పార్టీ గురించి పెద్దగా ఆలోచించినదీ లేదని చెప్పుకున్నారు. ఇపుడు ఎన్నికల్లో ఓటమి తరువాత భారీ ఎత్తున రిపేర్లు చేస్తున్నారు. అందులో భాగంగా పీఏసీలోనూ భారీ మార్పులు చేశారు. పనిచేసే వారే పీఏసీలో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ మార్పులు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటిదాకా వివిధ జిల్లాల అధ్యక్షులతో



రీజనల్ కో ఆర్డినేటర్లతో సమావేశాలను జగన్ నిర్వహించారు. అదే సమయంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులతో మీటింగ్స్ పెట్టారు. కానీ పార్టీకి గుండె కాయ లాంటి పీఏసీ మీటింగ్ ఓటమి తరువాత ఫస్ట్ టైం నిర్వహిస్తున్నారు. మరి ఈ మీటింగులో సంచలన నిర్ణయాలు తీసుకుంటారారా అన్న చర్చ సాగుతోంది. ఏపీలో కూటమి పాలన మరో నెలన్నరలో ఏడాది పూర్తి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద ఏ విధంగా పోరాటం చేయాలన్నది ప్రత్యేకంగా చర్చిస్తారు అని అంటున్నారు. అలాగే ఏపీలో అమరావతి రాజధాని పునర్నిర్మాణం పనులు త్వరలో మొదలవుతున్నాయి. అలాగే పోలవరం ప్రాజెక్ట్ ఎత్తుని తగ్గించారని వైసీపీ ఆరోపిస్తోంది. వక్ఫ్ సవరణ చట్టం మీద సుప్రీం కోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. ఇక కేంద్రంలో ఎన్డీయేతో రాజకీయ సంబంధాలు మీద చర్చ ఉంటుందా అన్నది కూడా ఆలోచిస్తున్నారు. అదే విధంగా జగన్ జనంలోకి ఎపుడు రావాలి ఏమిటి అన్నది కూడా చర్చిస్తారు అని అంటున్నారు. ఇక కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మీద వైసీపీ మార్క్ విశ్లేషణ ఉంటుందని చెబుతున్నారు. అలాగే కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని అమలు చేశారు ఎన్ని చేయలేదు అన్న దాని మీద కూడా చర్చిస్తారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక వైసీపీ ప్రతిపక్ష పాత్ర ఎలా పోషించాలన్న దాని మీద కీలక నిర్ణయాలు ఈ భేటీలో తీసుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి జగన్ పార్టీ వ్యవహారాల మీద పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టి పీఏసీ భేటీని నిర్వహిస్తున్నారు. సంచలన నిర్ణయాలు ఈ మీటింగ్ ద్వారా వస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఏ రకమైన ప్రకటనలు వస్తాయో.

# ఆయనకు అప్పీల్ చేసుకునే హక్కు లేదు : పాకిస్థాన్

గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటూ పాకిస్థాన్ జైల్లో మగ్గుతున్న భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌కు అనుకూలంగా 2019లో అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో ఓ లొసుగును పాకిస్థాన్ వాడుకుంటోంది. ఆ తీర్పులో అంతర్జాతీయ న్యాయస్థానం సూచించినట్లుగా అతడికి అప్పీల్ చేసుకునే హక్కు ఇవ్వలేదని అంటోంది. 2019 జూన్‌లో ఐసీజే భారత్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తూ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలని తేల్చిచెప్పింది. ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలని పాకిస్థాన్‌ను కోరింది. అప్పటివరకు ఉరిశిక్ష అమలు చేయొద్దని ఆదేశించింది. ఇదిలావుంటే 2023 మేలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి. దీనిని సవాలు చేస్తూ ఆ దేశ సుప్రీంకోర్టులో దాఖలైన కేసుపై ఇటీవల విచారణ జరిగింది. దోషుల తరఫు న్యాయవాది సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు వాదనలు వినిపిస్తూ జాదవ్ కేసు గురించి



ప్రస్తావించారు. గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత పౌరుడు జాదవ్‌కు ఉన్న అప్పీలు హక్కు అల్లర్ల కేసుల్లో దోషులుగా తేలిన పాకిస్థాన్ పౌరులకు ఇవ్వలేదని అన్నారు. దీనిపై పాకిస్తాన్ రక్షణ మంత్రిత్వ శాఖ న్యాయవాది స్పందిస్తూ.. అప్పట్లో దేశ న్యాయవ్యవస్థలో ఉన్న లోపాన్ని గుర్తించి అంతర్జాతీయ న్యాయస్థానం జాదవ్‌కు కాన్సులర్‌తో మాట్లాడేందుకు అనుమతిస్తూ ఆ తీర్పును ఇచ్చిందని తెలిపింది. ఆ తీర్పు తర్వాత వియన్నా ఒప్పందానికి అనుకూలంగా చట్టాల్లో మార్పులు చేసినట్లు వెల్లడించింది.

ఇది పునఃసమీక్షకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని చెప్పింది. ఇక 2023 అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న పౌరులు ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేసుకునే హక్కును కల్పించే అంశంపై అటార్నీ జనరల్ మన్సూర్ ఉస్మాన్ అవాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారని, దీనికి రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరినట్లు కోర్టు పేర్కొంది.

నావికాదళంలో విధులు నిర్వర్తించి కొంత కాలానికి పదవీ విరమణ చేసిన కుల్‌భూషణ్ జాదవ్ ఇరాన్‌లోని చాబహార్‌లో వ్యాపారం చేసేవారు. 2016లో ఇరాన్‌లో పాకిస్థాన్ ఏజెంట్లు ఆయనను అపహరించారు. ఆ తర్వాత బలూచిస్థాన్‌లోకి ఆయనను తీసుకొచ్చి అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. 2017 ఏప్రిల్‌లో గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్ మిలిటరీ కోర్టు ఆయనకు మరణశిక్ష విధించింది. ఈ అంశంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌లో ఉంటున్న జాదవ్‌ను పాక్ అపహరించిందని ఆరోపించింది. జాదవ్ మరణశిక్షను సవాల్? చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 2019లో దీనిపై దర్యాప్తు చేసిన ఐసీజే.. జాదవ్ భారత అధికారులతో మాట్లాడేందుకు వీలు కల్పించింది.

# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందగా.. సుమారు 100 మందిని సహాయక బృందాలు కాపాడాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. బాగ్నా గ్రామంలో ఇల్లు కూలిపోవడంతో ముగ్గురు మరణించారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాంబన్ కుల్బీర్ సింగ్ ధృవీకరించారు. మృతులను మొహమ్మద్ అకిబ్ (14), మొహమ్మద్ సాకిబ్ (9), మోహన్ సింగ్ (75) గా గుర్తించారు. వీరందరూ బాగ్నా పంచాయతీ నివాసితులు.

మరోవైపు.. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. సుమారు 100మందిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూలో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమై గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది.



ఇదిలా ఉండగా.. భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. రాంబన్‌లో కొండ చరియలు విరిగిపడడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇక, జిల్లా అంతటా రెండు హోటళ్ళు, అనేక దుకాణాలు, నివాస నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రహదారులన్నీ బురదతో నిండిపోయాయి. మహిళలు, పిల్లలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నితీష్‌ది కుర్చీల గోల.. వారిది అవకాశవాద కూటమి

**బక్సర్:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్రంలో జేడీయూ-బీజేపీ కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ఖర్గే ఆదివారంనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీష్ కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు)కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు" అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ, అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంటు సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్



బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోదీ, బీజేపీ నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

**మోదీ ఇస్తామన్న ఆర్థిక ప్యాకేజీ ఏమైంది?**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడాది క్రితం ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఖర్గే నిలదీశారు. "2015 ఆగస్టు 15న బీహార్‌కు రూ.1.25 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. ఆ సంగతేమిటని నితీష్ కుమార్‌ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు" అని ఖర్గే విమర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సభికులకు చూపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి ప్రజలు ఓటు వేయాలని కోరుతూ ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.

**నేషనల్ హెరాల్డ్ కేసుపై..**

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల ఛార్జిషీటు నమోదు చేయడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా టార్గెట్ చేసేందుకే ఇలా చేశారని, తమ నాయకులు వీటికి బెదిరిపోదని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, మెరుగైన సమాజం కోసం వారెప్పుడూ ఆలోచించరని, కులం, మతం పేరుతో సమాజాన్ని విడగొట్టాలని చూస్తాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లును ఆమోదించడం వెనుక మతపరమైన విభజనలు సృష్టించే కుట్ర ఉందని ఖర్గే ఆరోపించారు.

# అమెరికాలో భారతీయులకు కొత్త టెన్షన్

అగ్రరాజ్యం అమెరికా అంటేనే విదేశీయులకు భయం పుడుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక, భారతీయుల దుస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది. భారతీయుల వీసాలే ఎక్కువ సంఖ్యలో రద్దు అవుతున్నాయి. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని తేలింది. వీసా రద్దు అంటూ భారతీయులకు మెయిల్స్ వస్తున్నాయి. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, విద్యార్థులు అక్కడే చదువుకున్నారు. చాలా ఏళ్లుగా అమెరికాలోనే ఓపీటీపై ఉద్యోగాలు చేస్తున్నారు. ఓపీటీ అంటే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైయినింగ్. దీని ప్రకారం అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగం చేయవచ్చు. ఇలా ఉద్యోగం చేస్తున్న వారి వీసాలే ఇప్పుడు అమెరికాలో ఎక్కువగా రద్దు అవుతున్నాయి. అయితే, ఈ వీసాల రద్దుకు మాత్రం కారణాలు స్పష్టం చెప్పడం లేదు. ఒక్క మెయిల్‌తో వీసాలను రద్దు చేస్తున్నారు. దీంతో, భారతీయులు గందరగోళం నెలకొంది. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈ విషయంపై భారత విదేశాంగ




శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. ఇక, చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే.

## పాకిస్థాన్‌లో హిందూ మంత్రిపై దాడి..
## ప్రజాప్రతినిధులపై దాడులు సరికాదన్న ప్రధాని




పాకిస్థాన్ లోని సింధ్‌కు చెందిన ముస్లిం లీగ్-నవాజ్ శాసనసభ్యుడు, మత వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఖేల్ దాస్ కోహిస్తానీపై దాడి జరిగింది. ఈ విషయంపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ప్రజా ప్రతినిధులపై దాడులు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై తాను కోహిస్తానీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా సైతం ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని, దాడిలో పాల్గొన్న దుండగులను వెంటనే అరెస్టు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అసలేం జరిగిందంటే.. హిందూ నేత అయిన ఖేల్ దాస్ కోహిస్తానీ పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ శాసనసభ్యుడిగా, మత వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు. సింధ్ రాష్ట్రంలో నిర్మించనున్న నూతన కాలువలకు ఇటీవల ఆయన ప్రణాళికను రూపొందించారు. అయితే దీనివల్ల తమకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. శనివారం ఆయన సింధ్‌లోని తట్టా జిల్లా గుండా వెళ్తుండగా నిరసనకారులు సమాఖ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన కాన్వాయ్‌పై కర్రలు, టమాటలు, బంగాళాదుంపలతో దాడి చేశారు. అయితే ఈ దాడిలో కోహిస్తానీకి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.

## నేను మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేను..



**న్యూఢిల్లీ:** బ్లడీ షిట్ షో అంటూ ఢిల్లీ విమానాశ్రయ సేవలపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసహనం వ్యక్తం చేశారు. పరుష పదజాలం ఉపయోగించినందుకు ఎక్స్‌క్యూజ్ చేయాలని, ప్రస్తుతం మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేనంటూ తనకు కలిగిన అసౌకర్యంపై ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇంతకూ ఏం జరిగిందంటే.. శనివారం రాత్రి సీఎం ఒమర్ అబ్దుల్లా ఇండిగో విమానంలో జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడం, విమానాశ్రయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆ విమానాన్ని దారిమళ్లించారు. మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం.. రాత్రి ఒంటి గంట సమయంలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో దిగింది. మరో రెండు గంటల తర్వాత అంటే ఆదివారం తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నారు. అయితే విమానం ఆలస్యం కావడంపై ఒమర్ అబ్దుల్లా ఫైర్ అయ్యారు. ఢిల్లీ విమానాశ్రయం బ్లడీ షిట్ అంటూ పరుష పదజాలంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానం దాదాపు మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఢిల్లీ విమానాశ్రయంలో దిగాల్సిన విమానం.. జైపూర్‌లో ల్యాండ్ అయింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నేను విమానం మెట్లపై నిలుచుని మాట్లాడుతున్నా. స్వచ్ఛమైన గాలిని పొందుతున్నా. ఇక్కడి నుంచి ఎప్పుడు బయలుదేరుతామో నాకు తెలియదు. అంటూ ట్వీట్ చేశారు. తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నట్లు మరోసారి ఎక్స్‌లో పోస్టుచేశారు. కాగా, గత వారం రోజులుగా ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమాన సర్వీసులను దారిమళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతికూల వాతావరణం కారణంగా సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయంటూ ఢిల్లీ విమానాశ్రయం ఆదివారం ఉదయం ప్రయాణికులకు ఓ సలహా జారీ చేసింది. సర్వీసుల షెడ్యూల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది.

## పదో తరగతి విద్యార్థి పాట్లు



**బెంగళూరు:** పరీక్షల్లో పాసయ్యేందుకు విద్యార్థులు నానా తంటాలు పడుతుంటారు. కొందరు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణులవుతారు. మరికొందరు ఏమీ చదవకుండానే పరీక్ష హాల్‌కు వెళ్లి.. సినిమా స్టోరీలు, ప్రేమ కథలు, తోచిందేదో రాసి ఆన్సర్ షీట్లను నింపేస్తారు. బరువు చూసైనా పాస్ మార్కులు వేస్తారేమోనని!. ఇక మరికొందరైతే తమది ఖాళీ బుర్ర.. ఎలాగైనా ఈ గండం నుంచి బయట పడేయాలని, మీకు ఎప్పుడూ రుణపడి ఉంటానని పరీక్ష పేపర్లు దిద్దేవారిని వేడుకుంటారు. ఇంకొందరైతే ఆన్సర్ షీట్లలో డబ్బులు పెట్టి.. తమను పాస్ చేయాలని బతిమిలాడుతూ ఉంటారు. అయితే ఇక్కడ ఓ విద్యార్థి మాత్రం.. తన ప్రేమ భవితవ్యం మీ చేతిలోనే ఉంది.. పరీక్షలో పాస్ చేసి నా లవ్‌ను గెలిపించండి అంటూ పరీక్ష పేపర్‌లో రాసి బతిలాడుకున్నాడు. ఈ ఘటన కర్ణాటకలోని బెళగావి జిల్లా చిక్కోడిలో జరిగింది. కర్ణాటకలో ఇటీవలే సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ అదేనండి పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఉపాధ్యాయులు పేపర్లు దిద్దుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆన్సర్ షీట్ దిద్దుతుండగా.. రూ.500 నోటు కనిపించింది. అందులో దయచేసి నన్ను పాస్ చేయండి. నా ప్రేమ ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. నేను పరీక్షలో పాస్ అయితేనే.. ప్రేమలో కూడా పాస్ అవుతాను. మీరు నన్ను పాస్ చేస్తే డబ్బులు ఇస్తాను. నన్ను పాస్ చేయకపోతే.. మా అమ్మానాన్న నన్ను కాలేజీకి పంపించరు అని విద్యార్థి అని రాసుకొచ్చాడు. అది చూసిన టీచర్ ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు ' పిల్లాడికి ఎంత కష్టం వచ్చింది'..' పాస్ చేసేయండి సార్.. పాస్ చేసేయండి'.. ' ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఆ విద్యార్థితో పాటు చాలా మంది కూడా ఆన్సర్ షీటులో డబ్బులు పెట్టి.. పాస్ చేయమంటూ బతిమలాడటం గమనార్హం.

## ప్లే కార్డులతో అందాల పోటీలను వ్యతిరేకిద్దాం..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లాలోని హస్తినాపురం డివిజన్ లో మహిళా శాఖ ఆధ్వర్యంలో అందాల పోటీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం ఇంద్ర అధ్యక్షతన నిర్వహించిన, కార్యక్రమం,ప్లే కార్డులతో అందాల పోటీలను వ్యతిరేకిద్దాం మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఆదివారం రోజు చేపట్టిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద సరూర్ నగర్ మండలం కార్యదర్శి వికమల లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లోని,72వ మిస్ వరల్డ్ అందాల పోటీలను,హైదరాబాద్లో నిర్వహిస్తున్నారు.దీనికి వ్యతిరేకంగా,అంతర్జాతీయ అందాల పోటీలు జరగడం స్త్రీల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉందని వెంటనే ఈ పోటీలను రద్దు చేయాలని అన్ని మహిళ సంఘాల ఆధ్వర్యంలో గత నెల నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమాలు కు భాగంగా,ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పాల్గొన్న సభ్యులు సీతమ్మ, జ్యోతి,గాయత్రి,ఇంద్ర, లక్ష్మమ్మ,ఈదమ్మ, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

## టోనీ అండ్ గై లగ్జరీ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ప్రారంభం..





**ప్రజావినికిడి,(బాలాపూర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ చౌరస్తాలో సందీప్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శివారెడ్డి, తిరుపతి రెడ్డి,కిరణ్ కుమార్ నేతృత్వంలో టోనీ అండ్ గై లగ్జరీ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి,బచ్ పన్ స్కూల్ చైర్మన్ చిగురింత తిరుపతి రెడ్డి,నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..

### మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్..

### చేగుర్ లో ఘనంగా మైసమ్మ పండుగ..



**ప్రజావినికిడి,(నందిగామ):**(అమ్మవారి ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు.నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వాన మేరకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు.అనంతరం స్థానిక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకాదశి పైకి వచ్చి ఐక్యతతో గ్రామస్థాయిలో గ్రామ దేవతల పండుగలు జరుపుకోవడం శుభసూచకమని వారు కొనియాడారు. అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మిక చింతనలు గ్రామాల్లో తూచా తప్పకుండా పాటించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,అశోక్, దయానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ ద్వారానే డిగ్రీ ప్రవేశాలు

హైదరాబాద్**ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :** : రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ –తెలంగాణ(దోస్త్) ద్వారా చేపట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మంగళవారం(ఏప్రిల్ 22) ఇంటర్మీడియేట్ ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో వారం రోజుల్లోగా డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఉన్నత విద్యామండలి ఏర్పాట్లు చేస్తోంది. ఏటా ఇంటర్మీడియేట్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేస్తుండగా, ఈసారి ఫలితాలు వెలువడిన రెండు మూడు రోజుల్లో దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానున్నది.దోస్త్‌లో భాగంగా డిగ్రీలో నాలుగు విభాగాల నుంచి మూడు సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానం తొలగించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించారు. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ విధానంలో దోస్త్ ద్వారా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు చేపడుతున్నారు. అయితే ఈ విధానంలో ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆన్‌లైన్ ప్రవేశాలపై అవగాహన లేకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉన్నత విద్యామండలి దృష్టికి రాగా, లోపాలు సవరించి ఆన్‌లైన్ విధానంలోనే డిగ్రీ ప్రవేశాలు చేపట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో 2015- 16 విద్యా సంవత్సరం వరకు విద్యార్థులు డిగ్రీ సీట్ల కోసం డిగ్రీ కళాశాలల్లో వేర్వేరుగా దరఖాస్తులు చేసుకునేవారు.

# తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే..

### రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి..





ప్రజావినికిడి (మహబూబాబాద్ ):
బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ వల్లభ్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్ష ,మండల సంరచన ప్రభారీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ చంద్రశేఖర్ తివారి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శ్రీ గజ్జల ప్రేమిందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా సంరచన ప్రభారీ సీతారాం నాయక్ ఎక్స్ ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ తివారి మాట్లాడుతూ, తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వస్తుంది ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు అని అన్నారు.కార్యకర్తలు అందరూ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం పై పోరాటం చేస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పథకాలను కూడా గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తీసుకొని వెళ్లాలని సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అవినీతితో కూడిన పరిపాలన సాగించారు.టిఆర్ఎస్ పార్టీ కూడా కుటుంబ రాజకీయాలతో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా దోచుకుంది.కాంగ్రెస్ పార్టీ కూడా అమలుకాన్ని హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకోవాలని ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలని ఆలోచన లేదు అన్నారు.
మహబూబాబాద్ జిల్లా సంరచన ప్రబారి శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,గిరిజన నియోజకవర్గంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాలో బిజెపి పార్టీని ప్రజలందరూ కూడా ఎంతో విశ్వాసంతో నమ్మకంతో ఆదరిస్తున్నారు.కాబట్టి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ బి ఆర్ స్ పార్టీలకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది సీట్లు ఇచ్చి టిఆర్ఎస్ కు ఒక సీటు కూడా ఇవ్వలేదు కాబట్టి మహబూబాబాద్ జిల్లాలో కూడా బీజేపీ పార్టీని గ్రామ గ్రామాన బిజెపి బూతు కమిటీలను విస్తరిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు.

## మనిషి దాహం తీర్చడమే మానవత ధర్మం..

### మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్..

### షాద్ నగర్ సర్కార్ దావఖాన వద్ద కొండే మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అంజయ్య యాదవ్..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మనిషికి నీటి దాహం తీర్చడమే మానవత ధర్మమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు . ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని సర్కార్ దావాఖాన వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. వేసవికాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటే సేవా మార్గం చలివేంద్రం ఏర్పాటని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలను పాల్గొని తమ మానవత్వాన్ని చాటాలని కోరారు. మండుటెండలో పాదాచారులకు, సర్కారు దావాఖానాకు వచ్చే రోగులకు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం మంచి పరిణామమని,కొండ మల్లేష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,వైస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య,రంగంపల్లి ఆంజనేయులు,మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్, జర్పుల సుధాకర్, రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో పెనుగాలుల బీభత్సం

### విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, చెట్లు నేల రాలిన మామిడి, వరి పంటకు నష్టం

### విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఆలంపూర్ మండలంలో వడగండ్ల వానతోపొగాకు రైతులకు నష్టం

### మల్దకల్‌మండలంలో పిడుగుపాటుతో రెండు ఎద్దులు మృతి

గద్వాల **ఏప్రిల్ 20, ప్రజావినికిడి, :**
నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూరు మండ లం, పర్వతాయపల్లి, కుమ్మెర తదితర గ్రామాలలో వడగండ్ల వాన కురిసింది. భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పెద్ద ఎత్తున చెట్లు నే లకూలాయి. రోడ్లు, కల్లాలపై ఆరబోసిన మొక్కజొ న్న వర్షం ధాటికి కొట్టుకుపోయింది. తాడూర్, నాగర్‌కర్నూల్ మండలాలతో పాటు తెలకపల్లి తదితర మండలాల్లో భారీగా వర్షం పడింది. జిల్లా కేంద్రంలో హోర్డింగ్‌లు కూలిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు తెగి పడడంతో ఆదివారం రాత్రి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రేకు ల షెడ్లు సపారాలు నేలమట్టమయ్యాయి. పెద్ద సం ఖ్యలో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది.
కోత దశకు వచ్చిన మామిడికాయలు భారీ ఈదురుగాలి కారణంగా కాయలు నేలరాలాయి. నెల్లికొండ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో ఒకేసారి వర్షం, తీవ్రమైన గాలి వీచడంతో ధాన్యం తడిసిపోయి టార్పాలిన్లు కొట్టుకుపోవడంతో రైతులు అసహనానికి గురయ్యారు. వారం రోజులు వర్షం పడకుంటే వడ్లు, మక్కలు అమ్ముకునే వారమని రైతులు పేర్కొన్నా రు. పెంట్లవెల్లి మండలంలో ఆదివారం సాయం త్రం



వీచిన గాలి బీభత్సానికి పలు పంటలు దెబ్బతిన్నాయి. గోపాలపురం, సింగవరం, కోడూరు గ్రామాలలో చెరువు, బోర్ల కింద దాదాపు 1,500 ఎకరాలకు పైగా వరి పంట సాగు చేశారు. వారం, పది రోజుల్లో కోతకు సమాయత్తమవుతుండగా సాయంత్రం వీచిన గాలులకు వరి పంట నేలకొరిగింది. పలు గ్రామాల్లో ఈదురుగాలులకు మామిడికాయలు నేలరాలాయి. పక్వానికి రాకముందుకే రాలడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. బిజినేపల్లి మండలంలోని పలు గ్రామాల లో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృ ష్టించింది. వరి, మొక్కజొన్న నేలకొరిగాయి. ధా న్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. భారీ గాలివాన కు భారీ చెట్లు నెలకొరిగాయి. రేకుల ఇల్లు, పెంకుటిళ్లు పడిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరగడం తో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. భారీ గాలివానకు సాయినిపల్లిలో చెవిటి శంకర్ ఇంటి పైక ప్పు లేచిపోవడంతో ఇంట్లోనే తల దాచుకునేం దుకు భయపడడంతో చుట్టుపక్కల వాళ్లు అతన్ని కాపాడారు. లట్టుపల్లి గ్రామంలో గత 15 రోజుల క్రితం ఆరబెట్టిన ధాన్యం తడిసి పాడైంది. జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండల పరిధిలో వెంకటాపురం, ఉప్పల, పర్దిపురం, తుపత్రాల, తదితర గ్రామాల్లో గాలివాన తీవ్ర బీభత్సం సృష్టించిం ది. వెంకటాపురంలో చెట్లు, విద్యుత్ వైర్లు నేల కు వాలడంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిం ది. అలంపూర్ మండల కేంద్రంలోని లింగనవా యి, క్యాతూరు, కొనేరు, బుక్కాపురం, గొందిమల్ల, ర్యాలంపాడు, సింగవరం, భీమవరం గ్రామాలలో ఆదివారం కురిసిన వడగండ్ల వానతో పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. మల్దకల్ మం డలం, చిప్పదొడ్డి గ్రామంలో పిడుగుపాటుతో రెం డు ఎద్దులు మృతి చెందాయి. మేడ్కుందా రామన్ గౌడ్ అనే రైతు ఎద్దులు పొలం దగ్గర ఉండగా ఉరుము పడి మృతి చెందాయి. ఎద్దుల విలువ దాదాపు రూ.2 లక్షల వరకు ఉండనునట్లు రైతు తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చానాళ్ల తర్వాత పోస్ట్ పెట్టిన మహేశ్



హీరో మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. కొన్నిరోజుల క్రితం ఒడిశాలో షూటింగ్ పూర్తి చేసుకుని వచ్చాడు. ఆ వెంటనే తన కుటుంబంతో కలిసి ఇటలీ ట్రిప్ వేశాడు. తాజాగా తిరిగి హైదరాబాద్ వచ్చేశాడు. ఈ క్రమంలోనే తల్లి గురించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. మహేశ్ బాబుకు తల్లి ఇందిరా దేవి అంటే ఎంతిష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ 2022లో ఆమె చనిపోవడం మాత్రం మహేశ్ కి తీరనిలోటు అని చెప్పొచ్చు. తర్వాత సందర్భం వచ్చిన ప్రతిసారి ఆమెని గుర్తుచేసుకుంటూ ఉంటాడు. తాజాగా ఆదివారం (ఏప్రిల్ 20) ఆమె పుట్టినరోజు సందర్భంగా మహేశ్ బాబు లవ్లీ పోస్ట్ పెట్టాడు. మాటల్లో చెప్పలేనంతగా నిన్ను మిస్ అవుతున్నా అమ్మ.. హ్యాపీ బర్త్ డే అని అమ్మతో కలిసి ఉన్న ఓ ఫొటోని మహేశ్ బాబు పోస్ట్ చేశాడు. దీనికి అతడి అభిమానులు తెగ కామెంట్స్ పెడుతున్నారు. తల్లినే కాదు కుటుంబానికి మహేశ్ చాలా ప్రాధాన్యమిస్తాడు. అయితే షూటింగ్ లో ఉంటాడు. లేదంటే ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడిపుతూ కనిపిస్తుంటాడు. అందుకే ఏడాదిలో రెండు మూడు సార్లు కూతురు సితార కొడుకు గౌతమ్, భార్య నమ్రతతో కలిసి మహేశ్ ట్రిప్స్ కి వెళ్తూనే ఉంటాడు. ఇక రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న సినిమా విషయానికొస్తే.. ?అడవుల బ్యాక్ డ్రాప్ లో జరిగే అడ్వెంచరస్ కథతో దీన్ని తీస్తున్నారు. మహేశ్ తోపాటు ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మే 31న గానీ లేదా అంతకుముందే మూవీ గురించి అనౌన్స్ మెంట్ ఉండొచ్చని తెలుస్తోంది.



# ఉపేంద్ర పోషించిన అలాంటి పాత్ర చేయాలని ఉంది

సంపూర్ణేశ్‌బాబు సంజోశ్ అన్నదమ్ములుగా నటించిన సినిమా 'సోదరా' ఆర్తి, ప్రాచి బన్సాల్ హీరోయిన్లు. మన్మోహన్ మేనంపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సంపూర్ణేశ్ బాబు, సంజోశ్ తాజాగా మీడియాతో మాట్లాడారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. "అన్నదమ్ముల అనుబంధాన్ని వెండితెరపై ఆవిష్కరించే చిత్రమిది. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. అన్నగా బాధ్యత కలిగిన పాత్రలో నటించాను. నా వ్యక్తిగత జీవితానికి ఈ సినిమా ఎంతో దగ్గరగా ఉంటుంది. ఈ పాత్రలో యాక్ట్ చేయడానికి మొదట కాస్త ఇబ్బందిపడ్డా. పాత్రలోనే జీవించాలనే కారణంతో ఈ సినిమా పూర్తయ్యే వరకూ ఇతర ప్రాజెక్ట్‌లు చేయలేదు. వినోదంతోపాటు అన్ని రకాల భావోద్వేగాలతో సాగే చిత్రమిది. 'హృదయ కాలేయం'లో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. 'హృదయ కాలేయం' లాంటి సినిమాలు ఎందుకు చేయడం లేదని చాలా మంది అడుగుతున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నచ్చలేదు. ఈ చిత్రాన్ని మించిన కామెడీ కథ దొరికితే చేస్తా. 'ఏ'లో ఉపేంద్ర పోషించిన లాంటి పాత్ర చేయాలని ఉంది" అని తెలిపారు. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని సంజోశ్ తెలిపారు. ఇలాంటి మంచి కథలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు.



# 'సూర్యాపేట్ జంక్షన్'రిలీజ్ డేట్ ఫిక్స్

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపోందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ...ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు డిజిటిల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్" సాంగ్ తో పాటు టీజర్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తారని ఆశిస్తున్నాను." అని అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న ఆంధ్రా, తెలంగాణాలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ లో విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్ గారికి, రాంమోహన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సూర్యాపేట్ జంక్షన్ సినిమాని థియేటర్ లలో ప్రతి ఒక్కరూ చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.

# ఎ ఆర్ యం-అన్వేషిప్పిన్ కండెతుమ్ చిత్రానికి గాను
## టోవినో థామస్ 48వ ఉత్తమ నటుడు
# కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు సొంతం..!!

ప్రజావినికిడి,(హైదరాబాద్):
గోల్డెన్ హార్స్ ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఫెస్టివల్, తైవాన్‌లో టోవినో థామస్ ఎ ఆర్ ఎం%ఴ% 2018 సినిమా ప్రదర్శనకు సంచలనాత్మక స్పందన

తన బహుముఖ ప్రజ్ఞ మరియు ఆకర్షణీయమైన స్క్రీన్ చిత్రణలకు ప్రశంసలు పొందిన టోవినో థామస్,భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా మారారు. ప్రామాణికతతో విభిన్న పాత్రలలో పూర్తిగా మునిగిపోయే సామర్థ్యంతో ప్రసిద్ధి చెందిన టోవినో,వివిధ శైలులలో ప్రేక్షకులను లోతుగా ప్రతిధ్వనించే ప్రదర్శనలను అందించడంలో ప్రశంసలు అందుకున్నారు.ఇప్పుడు,టోవినో థామస్ మలయాళ సినిమాను ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఎత్తులకు చేరుకునేలా చేస్తున్నాడు.అతని ఇటీవలి బ్లాక్‌బస్టర్‌లు, ఎ ఆర్ యం అలాగే 2018 మూవీ, తైవాన్, తైవాన్‌లో జరిగిన గోల్డెన్ హార్స్ ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పూర్తిగా నిండిన ప్రదర్శనలతో ప్రదర్శించబడ్డాయి.ఈ అద్భుతమైన చిత్రాల శక్తివంతమైన కథనం అలాగే టోవినో థామస్ అద్భుతమైన నటనతో ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారుఇటీవల ఎఆర్ యం మరియు అన్వేషిప్పిన్ కండెతుమ్ చిత్రాలకు ఉత్తమ నటుడి విభాగంలో కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డును గెలుచుకున్నారు.అంతర్జాతీయ వేదికపై మరియు స్వదేశంలో టోవినో థామస్‌కు ఇది ఒక గొప్ప విజయం. తన కెరీర్‌లో,టోవినో కెరీర్‌ను నిర్వచించే హిట్‌లు మరియు అనేక ప్రశంసలు సహా ముఖ్యమైన మైలురాళ్లను సాధించాడు.ఇది అతని కెరీర్‌లో మరో వరం.ముఖ్యంగా, అతను తన 2018 నటనకు సెప్టిమియస్ అవార్డ్స్ 2023లో ఉత్తమ ఆసియా నటుడి అవార్డును గెలుచుకున్నాడు మరియు %వా××పీూ%, ఫిల్మ్‌ఫేర్ అలాగే




ఆసియానెట్ నుండి ప్రతిష్టాత్మక అవార్డులను కూడా పొందాడు.
చిన్న పాత్రలతో తన కెరీర్‌ను ప్రారంభించిన టోవినో తరువాత ప్రధాన పాత్రలకు మారాడు అలాగే భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మక ప్రణాళికలను కలిగి ఉన్నాడు,అనేక ఆసక్తికరమైన చిత్రాలు అభివృద్ధిలో ఉన్నాయి. టోవినో అత్యంత విలువైన అదేవిధంగా ధనవంతుడైన మోలీవుడ్ నటులలో ఒకరిగా మారాడు. అతని మునుపటి చిత్రాలు "మిన్నల్ మురళి"అలా "తల్లుమల్ల" భారతదేశం అంతటా గణనీయమైన అభిమానులను ఏర్పరచుకున్నాయి. అతని రాబోయే ప్రాజెక్టుల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






## అభిమాన స్టార్ నుంచి గిఫ్ట్ పొందిన మోహన్‌లాల్

తాను ఎంతగానో అభిమానించే వ్యక్తి, ఫుట్‌బాల్ క్రీడాకారుడు, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి నుంచి ప్రత్యేక కానుక పొందారు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ మెస్సీ నుంచి అందుకున్న కానుకను చూపిస్తూ ఎక్స్ వేదికగా ఆయన తాజాగా పోస్ట్ పెట్టారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిందని ఆయన పేర్కొన్నారు. "జీవితంలోని కొన్ని క్షణాలు మాటల్లో చెప్పలేనివిగా అనిపిస్తాయి. అవి జీవితాంతం మనతోనే ఉంటాయి. అలాంటి మధుర క్షణాలనే ఈరోజు నేను ఆస్వాదిస్తున్నా. గిఫ్ట్ బాక్స్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం చేసి ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఒక్కసారిగా ఆశ్చర్యంతో నిండిపోయింది. అంతేకాదు, ఆ జెర్సీపై ఆయన స్వయంగా నా పేరు రాసి పంపారు. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతగానో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది చాలా ప్రత్యేకమనే చెప్పాలి. నా ఆప్త మిత్రులు రాజీవ్, రాజేశ్ లేకుండా ఇలాంటి అద్భుతమైన క్షణాలను నేను పొందేవాడిని కాదు. కాబట్టి వారిద్దరికీ ధన్యవాదాలు" అని మోహన్‌లాల్ తెలిపారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే.. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన 'ఎల్ 2: ఎంపురాన్' గత నెలాఖరులో విడుదలైంది. స్టీఫెన్ గట్టుపల్లి పాత్రలో మోహన్‌లాల్ యాక్టింగ్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆయన 'తుడరుమ్' కోసం వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613